క్లుప్తంగా

విద్యుత్ లైన్ పనులు ప్రారంభం



వాజేడు : మండల పరిధిలోని రాంపురం గ్రామంలో సోమవారం విద్యుత్ లైన్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుల్లె వెంకన్న, గొడ్డె సాయిబాబు ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సమస్యతో బాధపడుతున్న గ్రామస్తులకు విద్యుత్ లైన్ పనులతో సమస్య తీరనుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నరేష్, తోట నర్సింహులు, విశ్వనాథం, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

డప్పుల బహూకరణ



ములుగు రూరల్ : మండలంలోని కాశిందేవిపేటలో కళాకారులకు డప్పులు బహూకరించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాంద్‌పాషా 15 మంది కళాకారులకు డప్పులు అందించారు. నాయకులు ఎండీ అహ్మద్‌పాషా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, అజ్జు, కళాకారులు పాల్గొన్నారు.

జయంతి వేడుకలు



మంగపేట:కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు, దివంగత నేత నల్లెల కుమారస్వామి జయంతిని మండలంలోని వైఎస్సార్ సెంటర్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి చిత్రపటం వద్ద నివాళులర్పించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. జిల్లా, నియోజక వర్గ, మండల సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పరిశీలన



ఏటూరునాగారం : మండలంలోని బతుకమ్మ నిమజ్జనం చేసే ప్రాంతాలను స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై రాజ్‌కుమార్, నరేష్ పరిశీలించారు. గోదావరి, జంపన్నవాగు ఉప్పొంగడంతో నిమజ్జనం చేసే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఎవరూ కూడా వాగులు, గోదావరి, చెరువుల్లో దిగవద్దని, బతుకమ్మ నిర్వాహకులు, మహిళలతోపాటు పురుషులు కూడా అందుబాటులో ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. రొయ్యూర్, శంకరాజుపల్లి, క్రాస్‌రోడ్డులోని చెరువులను పరిశీలించి సూచనలు చేశారు. అలాగే పోలీసులు అన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తున్నారన్నారు. సమస్య ఉంటే డయల్ -100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

హజ్ యాత్రకు ఎంపిక

భూపాలపల్లి రూరల్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లేందుకు ఖదీర్ అహ్మద్-గౌసియా బేగం, హనీఫ్-అమీన బేగం ఎంపికైనట్లు తెలంగాణ హజ్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సర్వర్ మోహియొద్దీన్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి ఎంపిక పత్రాలను అందించి, సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

ములుగు రూరల్: జంగాలపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గోవిందరావుపేట: పస్రా రెడ్డి బజారులో బతుకమ్మలతో..



వెంకటాపురం(కె): బతుకమ్మను పేర్చుతున్న మహిళలు



కన్నాయిగూడెం: బుట్టాయిగూడెంలో..





గోవిందరావుపేట: చల్వాయి కాల్వ వద్ద..



ఎస్ఎస్‌తాడ్వాయిలో..



ఏటూరునాగారంలో..



మంగపేట: కమలాపురంలో..



మంగపేట: మల్లూరులో..



ఏటూరునాగారంలో..

సప్తవర్ణ శోభితం.. సద్దుల బతుకమ్మ

వెంకటాపురం(కె) : మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాయంత్రం గ్రామ కూడళ్లు, దేవాలయాలకు వెళ్లి బతుకమ్మల పాటలు పాడారు. మండల కేంద్రంతో పాటు ఎదిర, సూరవీడు, రామచంద్రాపురం, ఉప్పేడు, బర్లగూడెం, ఆలుబాక, పాత్రాపురం, మరికాల, బెస్తగూడెం గ్రామాల్లో మహిళలు సద్దుల బతుకమ్మ పండుగను నిర్వహించారు.

పోయిరా బతుకమ్మ.. మళ్లీ రా..

కన్నాయిగూడెం : సద్దుల బతుకమ్మ వేడుకలను మండలంలోని ఆడపడుచులు సోమవారం ఘనంగా నిర్వహించారు. చివరిరోజు కావడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలను సేకరించి రంగులు వేసి బతుకమ్మలను పేర్చారు. మండలంలోని చింతగూడెం, బుట్టాయిగూడెం, ముప్పనపల్లి, గూర్రేవుల, లక్ష్మీపురం, తుపాకులగూడెం గ్రామాల్లో సద్దుల బతకమ్మను ఆడపడుచులు నిర్వహించారు. అనంతరం గోదావరికి బతుకమ్మలను గోదావరికి తీసుకెళ్లి గౌరమ్మకు పూజలు చేసి నీటిలో నిమజ్జనం చేశారు.

ముగిసిన సద్దుల బతుకమ్మ

గోవిందరావుపేట : మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, పస్రా, బుస్సాపూర్, మచ్చాపూర్, దుంపెల్లిగూడెం, లక్ష్మీపురం, రాఘవపట్నం, ప్రాజెక్టునగర్ గ్రామాల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా ఆడిపాడి నృత్యాలు చేశారు. అనంతరం చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ములుగు రూరల్ : మల్లంపల్లి మండలంలోని రాంచంద్రాపూర్, మహ్మద్‌గౌస్‌పల్లి, ములుగు మండలంలోని జంగాలపల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం బతుకమ్మ ఆడిపాడి నిమజ్జనం చేశారు.

మంగపేట : మంగపేట, కమలాపురం, మల్లూరు, తిమ్మంపేట, రాజుపేట తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలతో సాయంత్రం ఆటస్థలాలకు చేరుకుని రాత్రి 11 గంటల వరకు బతుకమ్మ ఆడిపాడారు పోయిరా గౌరమ్మా.. పోయిరావమ్మా... మాఇంటి మహాలక్ష్మి పోయిరావమ్మా అంటూ సద్దుల బతుకమ్మను మహిళలు అర్ధరాత్రి వాగులు, చెరువులు, కుంటలు గోదావరిలో నిమజ్జనం చేశారు.

ఎస్ఎస్‌తాడ్వాయి : మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మలతో బొడ్రాయి వద్దకు వెళ్లి ఆడిపాడారు. గౌరమ్మను పసుపు, కుంకుమలతో పూజించారు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

ఏటూరునాగారం : మండలంలోని సద్దుల బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సోమవారం ఘనంగా నిర్వహించారు. రామాలయంలో తులసి గద్దెకు మహిళలు పూజలు చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. బొడ్రాయి, బస్టాండ్, క్రాస్‌రోడ్డుతోపాటు రొయ్యూర్, శంకరాజుపల్లి తదితర గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.

వెంకటాపురం(ఎం) : మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. పాలంపేటకు చెందిన మహిళలు బతుకమ్మలతో రామప్ప గార్డెన్‌కు చేరుకొని బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం స్థానిక కాల్వలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



ఏటూరునాగారం: బస్టాండ్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ములుగు రూరల్: మహ్మద్‌గౌస్‌పల్లిలో..



ఎస్ఎస్‌తాడ్వాయి: నార్లాపూర్‌లో..



మంగపేట: తిమ్మంపేటలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



మంగపేట: బతుకమ్మ ఆడేందుకు వెళ్తూ..



ఏటూరునాగారం: బతుకమ్మలతో రామాలయం వద్దకు వెళ్తున్న మహిళలు



వేడుకలను పరిశీలిస్తున్న ఎస్సై రాజ్‌కుమార్



ఏటూరునాగారం: బతుకమ్మతో యువతులు



ములుగు రూరల్: మల్లంపల్లిలో..



బొడ్రాయి వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఏటూరునాగారం: బతుకమ్మను పేర్చుతున్న మహిళలు

వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి భాస్కర్

వెంకటాపురం(కె) : వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి భాస్కర్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సిబ్బంది వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల్లో ఎవరైన జ్వరంతో బాధపడుతున్నారా అని అడిగి తెలుసుకుని సర్వే నిర్వహించారు. హెచ్ఓ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మోహన్, ఏఎన్ఎం ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలపడమే లక్ష్యం

వెంకటాపురం(కె) : భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలపడమే సంఘ్ లక్ష్యమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వరంగల్ విభాగ్ ప్రచార ప్రముఖ్ మిట్టపల్లి వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందేళ్లుగా సంఘం చేసిన తపస్సు కారణంగానే సమజంలో సత్ఫలితాలు చూడగలుగుతున్నామని తెలిపారు. దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే యావత్ ప్రజలు పంచ పరివర్తన్‌గా పిలువబడే ఐదు అంశాలను తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పానగంటి శ్రీరామచంద్ర మూర్తి తదితరులు ఉన్నారు.

అందని బీమా.. రైతుల ఆవేదన



నీట మునిగిన పంట వరి పంట (ఫైల్)



మిర్చి నారుమడులు (ఫైల్)

- వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం
- పీఎంఎఫ్‌బీవై ప్రీమియం చెల్లింపులు నిలిపివేసిన ప్రభుత్వాలు

వెంకటాపురం(కె) : భారీ వర్షాలు, ఈదురు గాలులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సాగుచేసిన పంటలకు నష్టం వాటిల్లితే రైతులకు పరిహారం అందించేందకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకాన్ని ప్రారంభించింది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంత ప్రీమియం.. మిగితాది రైతులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పంటలు నష్టపోయిన రైతులు పరిహారం పొందేవారు.

నిలిచిన పథకం

పీఎంఎఫ్‌బీవై కింద పంటసాగు ప్రారంభంలో బీమా చేస్తే నష్టం వాటిల్లినప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో అంచనా వేసి బాధితులకు బీమా అందేలా చేసేవారు. ఐదేళ్ల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రీమియం చెల్లించక పోవడంతో పథకం నిలిచిపోయింది.

మండలంలో ఇలా..

మండలంలో వర్షాకాలం సీజనల్‌లో ఎక్కువగా వరి పంటను రైతులు సాగు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరిపొలాల్లో కొంత మేర కొట్టుకుపోవటంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. దీంతో రైతులు నష్టపోతున్నారు.బీమా పథకం అమలులో ఉంటే నష్టపోయిన పంటలకు కొంతమేరకు నష్ట పరిహారం అందేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫసల్ బీమా పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పీఎంఎఫ్‌బీవై అమలుచేయాలి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎంఎఫ్‌బీవై పథకాన్ని నిలిపి వేయడంతో భారీ వర్షాల వల్ల పంటలకు నష్టం వాటిల్లినా సమయంలో సాయం అందడం లేదు. పీఎంఎఫ్‌బీవై పథకాన్ని తిరిగి అమలు చేసి రైతులకు నష్టం కలుగకుండా చర్యలు చేపట్టాలి.

- కొప్పుల కృష్ణ, రైతు

పథకం అమలు కావడం లేదు



ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. కాగా కేంద్రం నుంచి ఈ పథకం అమలు కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతుల వివరాలు పంపించాలని ఆదేశాలు ఇస్తుంది. వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తున్నాం. పథకం నిలిపి వేయడంతో రైతులు నష్టపోతున్నారు.

- నవీన్, - నవీన్, ఏఓ

సరస్వతి అలంకరణలో దుర్గాదేవి

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా రామాలయం కమిటీ ద్వారా అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావు శర్మ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామాలయం భవాని మాలధారులు పాల్గొన్నారు. అలాగే స్టార్ యూత్, సాయిబాబా క్రాస్‌రోడ్డు, ముత్యాలమ్మ, శివాలయంలో మూలనక్షత్రం సందర్భంగా అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు. భక్తులతో అమ్మవారి మండపాలు రద్దీగా కనిపించాయి.

వెంకటాపురం(ఎం) : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో వెంకటేశ్వర ధార్మిక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత సోమవారం సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినట్లు అర్చకుడు రఘునాథచార్యులు తెలిపారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి రాజేంద్ర దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



వెంకటాపురం(ఎం): సరస్వతి అలంకరణలో..

మంగపేట : మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో కనకదుర్గాదేవి అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. రాజుపేట వేణుగోపాలస్వామి ఆలయం, మంగపేట ఉమా చంద్రశేఖరస్వామి ఆలయం, బోరునర్సాపురంలో అమ్మవారు సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు అత్యంతభక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కమిటీ నిర్వాహకులు పలువురు దాతల సహకరంతో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దుర్గామాత సన్నిధిలో హోమం చేశారు.

కుంకుమ పూజలు

వాజేడు : మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయంలో సోమవారం మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. శరన్నవరాత్రి వేడుకల్లో ఎనిమిదో రోజు అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



మంగపేట: రాజుపేటలో..



వాజేడు: కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఎస్ఎస్‌తాడ్వాయి : లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాటిందని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ సకాలంలో అందించేందుకు మంత్రి సీతక్క కృషి చేస్తోందన్నారు. గౌరవ అధ్యక్షుడు అనంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముజఫర్ హుస్సేన్, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్దిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, అనుమాండ్ల రాజిరెడ్డి, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.